## 4. (24)

### దా.కీ 45:10-17

పల్లవి: కుమారి ఆలకించు - నీ వాలోచించి కుమారి చెవి యొగ్గుము

అ॥ప॥మరువుము నీదుస్వంత జనమును మరువుము నీదుతండ్రి యింటిని ॥కుమారి॥

1. ఈ రాజు నీ ప్రభువు - నీ సొగసు గోరె ఈ రాజు నీ ప్రభువు
ఈ రాజు నీదు సౌందర్యమును గోరె ఈ రాజునకు నమస్కరించుము ॥కుమారి॥

2. తూరు దేశ కుమార్తె - నైవేద్యములను - తీసికొని వచ్చును
ప్రజలలో ఐశ్వర్యవంతులు కుమారి నీ దయను వెదకెదరు ॥కుమారి॥

3. అంత:పురములో నుండు రాజ కుమార్తె ఎంతో మహిమగలది
శృంగారమైనట్టి ఆమె వస్త్రములు బంగారుబుట్టా పని చేసినవి ॥కుమారి॥

4. విచిత్ర పనిగల వస్త్రముల ధరించి - విచిత్ర పనిగల
రాజునొద్దకు కన్యకల వలన రమ్యముగా కొని రాబడుచున్నది ॥కుమారి॥

5. ఉత్సాహ సంతోషముతో - వారు వచ్చుచున్నారు ఉత్సాహ సంతోషముతో
రాజ నగరిలో ప్రవేశించుచున్నారు రాబడుచున్నారు కన్యలందరు ॥కుమారి॥

6. నీ తండ్రులకు ప్రతిగా - నీ కుమారులుందురు నీ తండ్రులకు ప్రతిగా
ఈ ధరణియందంతట నీవు వారిని అధికారులనుగ నియమించెదవు ॥కుమారి॥

7. తరములన్నిటను నీ - పేరు జ్ఞాపకముండు కరణి నొనర్చెదవు
కాన జనములు సర్వకాలము కృతజ్ఞతాస్తుతులు నీకు చెల్లింతురు ॥కుమారి॥